**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం

PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

RNI : TELTEL/2021/80267

సంపుటి: 6 సంచిక: 51, పేజీలు - 08

ఆదివారం, ఆగష్టు 16, 2026 వెల: 5 రూ/.

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates

Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



# మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన మహిళ జర్నలిస్ట్

▶ హబ్సిగూడ పన్నీర్ వ్యవహారంపై న్యాయం చేయాలని వేడుకోలు ▶ మాఫియా దాడి చేసిందని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

▶ కల్తీని వెలుగులోకి తెస్తే జర్నలిస్టులదే నేరమా.? ▶ అక్రమాలు చేసిన వాళ్లు హాయిగా తిరిగే స్వేచ్ఛ ఉంటే అక్రమాలు ఆగేది ఎలా.?

▶ ఉన్నత అధికారులు ఉక్కుపాదం అంటారు, కిందిస్థాయి అధికారులు రెడ్ కార్పెట్ వేస్తే ఉక్కు పాదం సాధ్యమేనా.?


మహిళ జర్నలిస్టు నుండి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్న దృశ్యం

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** కల్తీ ఆహార పదార్థాల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన మహిళా జర్నలిస్టుపై దాడి జరిగిందని, అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులను ఆశ్రయించినా తగిన న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బాధిత మహిళ జర్నలిస్టు మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లో పన్నీర్ ప్యాకింగ్‌కు సంబంధించిన వ్యవహారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమయంలో తమపై దాడి జరిగిందని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఓయూ పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.


మహిళా జర్నలిస్టుపై దాడికి తెగపడ్డ దృశ్యం

### కల్తీని అడ్డుకోవడం నేరమా.?

ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే కల్తీ ఆహార పదార్థాలపై సమాచారం సేకరించి, కన్ఫర్మేషన్ చేసుకొని, సంబంధిత అధికారులకు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత కాదా.? అని బాధితురాలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు డీజీపీ, కమిషనర్లు, ఉన్నత అధికారులు కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తుండగా, మరోవైపు అదే అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై కేసులు నమోదవుతున్నాయనే ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.

### దాడి చేసిన వారెవరు.? కేసులు ఎవరిపై.?

తమపై దాడి చేసిన ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, ఆ వీడియోలను పరిశీలిస్తే అసలు ఘటనలో ఎవరి పాత్ర ఏమిటన్నది స్పష్టమవుతుందని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. మాఫియా కు సంబంధించిన వాళ్లు తమపై దాడి చేసి, మహిళా జర్నలిస్టుపై దాడితో పాటు సెల్ఫోన్ లాక్కొని, అత్యంత అసభ్య పదజాలాలతో దూషించి వారిని అక్కడి నుండి తోసివేసిన దృశ్యాలు వీడియోలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ దాడికి గురైన తమ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న వీడియో ఆధారాలు, ఇతర వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే జర్నలిస్టులపైనే ఆగమేఘాల మీద కేసులు పెట్టడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నిస్తున్నారు.

### అక్రమార్కులకు అండగా మారుతుందా.?

కల్తీ ఆహార పదార్థాలపై సమాచారం ఇచ్చేవారిని, వాటిని వెలుగులోకి తీసుకువచ్చేవారిని అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తే మాఫియాలకు, అక్రమార్కులకు మరింత ధైర్యం చేకూరే ప్రమాదం ఉందని దీనిపై వెంటనే హైదరాబాద్ సిపి, డీజీపీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే అక్రమాలు చేసే మాఫియాలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. జర్నలిస్టులపై విచారణ చేయకుండా ఆగమేఘాల మీద కేసులు పెట్టడం కొనసాగితే భవిష్యత్తులో కల్తీ వ్యాపారాలపై సమాచారం బయటకు తీసుకురావడానికి ఎవరు ముందుకు వస్తారో ఉన్నత అధికారులు, ప్రభుత్వమే ఆలోచించాలి.

### పైస్థాయిలో ఉక్కుపాదం.. కిందిస్థాయిలో రెడ్‌కార్పెట్.?

హైదరాబాద్‌లో కల్తీ ఆహార పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులు పదేపదే హెచ్చరిస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఎందుకు కనిపిస్తున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు విరుద్ధంగా, విలువ ఇవ్వకుండా కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కల్తీ ఆహార మాఫియాను ఎలా కట్టడి చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

### డీజీపీ, హైదరాబాద్ సీపీ జోక్యం చేసుకోవాలి

హబ్సిగూడ లో జర్నలిస్టులపై పన్నీర్ మాఫియా దాడి ఘటనపై డీజీపీ, హైదరాబాద్ సీపీ పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. దాడి ఘటన, పోలీసులకు చేసిన ఫిర్యాదులు, నమోదైన కేసులు, అందుబాటులో ఉన్న వీడియోలు తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దాడికి పాల్పడిన వారెవరైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులపై నమోదైన కేసులను కూడా నిష్పక్షపాతంగా పునఃపరిశీలించాలని కోరుతున్నారు.

### మానవహక్కుల కమిషన్‌కు కీలక విజ్ఞప్తి

తమ హక్కులకు భంగం కలిగిందని ఆరోపిస్తూ మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన జర్నలిస్టులు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### మానవ హక్కుల కమిషన్ లో ఏ శాఖపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి.?

మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించే బాధితుల్లో ఏ ప్రభుత్వ శాఖలకు




సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయో ప్రభుత్వం విశ్లేషించాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నేతలు సూచించారు. ఒకే శాఖపై పదేపదే ఫిర్యాదులు వస్తున్నట్లయితే ఆ శాఖ పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టి లోపాలను సరిదిద్దాలని కోరారు. కల్తీ ఆహారం ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, దానిపై సమాచారం ఇచ్చే వ్యక్తులపై దాడి చేసి, భయపెట్టే వాతావరణం ఏర్పడితే ప్రజారోగ్యమే ప్రమాదంలో పడుతుందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు.

### కల్తీ మాఫియాపై ఉక్కుపాదం, జర్నలిస్టులపై కాదు

అవినీతి,అక్రమార్కులపై చట్టం తన పని చేయాలే తప్ప, అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చిన వారిని నిందితులుగా నిలబెట్టకూడదని ప్రజలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

### - గోల్కొండ కోటపై జెండా ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి!

- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కూడా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చారిత్రాత్మక అధికారికంగా గోల్కొండ కోటపై నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగించి, రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. ఈసారి వేడుకల్లో ఒక ప్రత్యేకత ఉంది. గోల్కొండ కోటపై తొలిసారిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవస్థలు దెబ్బ తిన్నాయని, వాటిని గాడిలో పెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేవలం ఓట్ల కోసమో, మొక్కుబడిగానో హామీలు ఇవ్వలేదని, ప్రతి పథకంలోనూ మానవీయత ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించడమే తమ లక్ష్యమని, అందుకే పౌరులందరికీ సమానత్వం, స్వేచ్ఛ అందించ దిశగా నవ తెలంగాణ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు.రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ముఖ్యంగా కృష్ణా-గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేస్తామని నీరందిస్తామన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి, అధికారంలోకి వచ్చిన స్వల్ప

2లో..



## జాతీయ జెండాను ఎగరవేసిన ప్రధాని మోదీ

### - ఎర్రకోటలో తొలిసారిగా వందేమాతరం ఆలాపన

**న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎర్రకోట ప్రాకారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగరవేయడం వరుసగా ఇది 13వ సారి. అయితే ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగరవేయడానికి ముందు జాతీయ గేయం వందేమాతరం ఆలపించారు. దేశ చరిత్రలో ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో 'వందేమాతరం'ను ఆలపించడం ఇదే తొలిసారి. ఇక, ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగరవేసిన తర్వాత భారత వాయుసేన ఎర్రకోటపై హెలికాప్టర్‌ల నుంచి పూలవర్షం కురిపించింది.

2లో..



## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

- అమరావతి గడ్డపై తొలిసారి స్వాతంత్ర్య వేడుకలు! - 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** భారతదేశం 80వ స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా చేసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర విభజన తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొన్న ఏపీ, తన రాజధాని అమరావతి వేదికగా తొలిసారిగా అధికారికంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించుకుంది. రాజధాని ప్రాంతమైన రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం మువ్వన్నెల జెండా ఎగిరింది. ఉదయం 9.27 నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేడుక ప్రాంగణానికి చేరుకున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా వచ్చిన సీఎం కాన్వాయ్‌కు బుల్లెట్ ఎస్కార్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరేడ్ మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఏపీపీఎస్సీ సహా వివిధ పోలీసు దళాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్ దళాలు నిర్వహించిన మార్చ్ పాస్ట్ వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

పోలీసు దళాల నుంచి సీఎం గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ ఏడాది వేడుకలను స్వర్ణాంధ్ర-2047 అనే థీమ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 2047 నాటికి అంటే భారత్ 100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే సమున్నత లక్ష్యంతో ఈ థీమ్ ఎంచుకున్నారు.

2లో..



# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం



కాలంలోనే 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, దీని వల్ల 25 లక్షల రైతు కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. 36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. సన్నవడ్లకు క్వీటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్టు వెల్లడించారు. వరి సాగులో పంజాబ్‌ను దాటేసి తెలంగాణ నంబర్ 1 స్థానానికి చేరుకుందని సీఎం గర్వంగా ప్రకటించారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

విద్య, వైద్యం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశాలని సీఎం తెలిపారు. విద్యా సూచీలో గతంలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు 18వ స్థానానికి చేరుకుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఒక అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామన్నారు. ఏటా 24000కోట్ల ముందస్తుగా విద్యార్థులకు బ్యాంకు ఖాతాల్లో వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీ కోసం వెయ్యి కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ఉక్కు సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నామన్నారు. కల్యాణ్ లక్ష్మి కింద 4790 కోట్లు అందజేశామని తెలిపారు. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు, పెట్రోల్ బంకులకు యజమానులుగా చేస్తున్నట్టు వెల్లడించారు.15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, రెండో విడత పంపిణీ్టి నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. రెండు విడతల్లో 5.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటికి ఐదు లక్షల ఇస్తున్నట్టు చెప్పారు. కొత్తగా 2.50 లక్ష మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టడం ద్వారా సామాజిక న్యాయానికి బాటలు వేసినట్టు తెలిపారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలే పరిమితం కాకుండా పెట్టుబడులు ఆకర్షణలోనూ రికార్డులు సృష్టిస్తోందని సీఎం వివరించారు. టీఎస్ ఐపాస్ ద్వారా 1.95 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 78 వేల ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. అమెజాన్ సంస్థ తెలంగాణలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోందని, హైదరాబాద్‌లో 355కుపైగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు పని చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసిన అక్రమాలు జరగకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామన్నారు.32 నెలల ప్రజా పాలన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 32 నెలల కాలంలోనే తెలంగాణ పురోగతి స్పష్టంగా కనిపిస్తోందని సీఎం అన్నారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం తెలంగాణ తలసరి ఆదాయం దేశం తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికంగా ఉండటమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వృద్ధ తల్లిదండ్రుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ తెలిపారు.

# యువతా.. నిజానిజాలు తెలుసుకుని ప్రశ్నించండి

**– మీ ఆలోచనను అమ్ముకోకండన్న పవన్ కళ్యాణ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విధ్వంసం కాదు నిర్మాణమే యువత ప్రధాన లక్ష్యం కావాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన పవన్ కళ్యాణ్ నేటి యువతకు పలు కీలక సూచనలు చేశారు. యువత కేవలం భారతదేశపు భవిష్యత్తు మాత్రమే కాదని భారతదేశ బలం కూడా అని అభివర్ణించారు. యువతరం ప్రశ్నించాలన్న పవన్ కళ్యాణ్ కానీ నిజానిజాలు తెలుసుకుని ప్రశ్నించాలని సూచించారు. మార్పు కోసం పోరాడాలని కానీ ఆ పోరాటం విధ్వంసం వైపు కాకుండా నిర్మాణం వైపు నడవాలని పిలుపునిచ్చారు. డబ్బుకు మీ ఓటును, తప్పుడు సమాచారానికి మీ ఆలోచనను అమ్ముకోకవద్దని సూచించారు. ద్వేషానికి మీ భవిష్యత్తును అప్పగించకండి అంటూ పవన్ కళ్యాణ్ యువతకు పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యామాల్లో వచ్చే ప్రతీ సమాచారం కూడా నిజమైనదిగా భావించవద్దని యువతకు పవన్ కళ్యాణ్ సూచించారు. ఏ విషయాన్ని అయినా నమ్మేముందు దాని గురించి ఆలోచించాలని, అలాగే ఆ విషయాన్ని అనుసరించే ముందు దాని గురించి ప్రశ్నించాలని నిర్ణయం తీసుకోవడానికి ముందు నిజానిజాలు పరిశీలించాలని సూచించారు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు గుడ్డిగా అనుసరించేవారు అవసరం కాదని ఆలోచిస్తూ, ప్రశ్నిస్తూ, పరిష్కారాలు చూపే యువత అవసరమని తెలిపారు. అల్లూరి, భగత్ సింగ్, నేతాజీల స్ఫూర్తితో దేశంలోని యువత తమ శక్తిని దేశ నిర్మాణానికి ఉపయోగించాలని పవన్ కళ్యాణ్ కోరారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువతే కాదు అవకాశాలను సృష్టించే యువత కూడా కావాలన్నారు. దేశాన్ని విమర్శించడమే కాదు, దేశాన్ని ముందుకు నడిపించే యువత కావాలంటూ యువతీ యువకులకు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, పరస్పర సహకారంతో ఏపీ అభివృద్ధిలో వేగంగా ముందుకెళ్తోందని పవన్ కళ్యాణ్ సూచించారు, అడవితల్లి బాట కింద 2,078 కోట్లతో 2,310 కి.మీ మేరకు గిరిజన ప్రాంతాలలో రహదారులు నిర్మించామని., 8 వేల కోట్లతో మెగా వాటర్ గ్రిడ్, 9,355 కోట్లతో 6,500 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించామని వివరించారు, రైతు సంక్షేమం, అటవీ పరిరక్షణ, అమరావతి అభివృద్ధి, పోలవరం పూర్తి వంటి కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. పిఠాపురం నియోజకవర్గంలోనూ వేయి కోట్లతో కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.

# జాతీయ జెండాను ఎగరవేసిన ప్రధాని మోదీ

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈరోజు ఉదయం ముందుగా తన అధికారిక నివాసం నుంచి రాజ్‌ఘాట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ జాతిపిత మహాత్మా గాంధీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుష్పాంజలి ఘటించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నేతృత్వం వహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటకు వచ్చారు. అక్కడ ప్రధాని మోదీకి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ స్వాగతం పలికారు. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ ఈ సందర్భంగా ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ సేథిని ప్రధానమంత్రికి పరిచయం చేశారు.ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం ఎర్రకోట ప్రాంగణం నుండి ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రోజు ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మారుమోగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతుందని అన్నారు. “ఆజ్ హర్ ఘర్ త్రిరంగా హై, హర్ మన్ త్రిరంగా హై” అని పేర్కొన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్ర్యం అని తెలిపారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేను బాపూజీకి, స్వాతంత్ర్య సమరయోధులందరికీ నివాళులర్పిస్తున్నానని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఎర్రకోట నుంచి వందేమాతరం ప్రతిధ్వనిస్తోందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఇటీవలి రోజుల్లో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల అనేక కుటుంబాలు ప్రభావితమయ్యాయని ఆయన చెప్పారు. బాధిత కుటుంబాలన్నింటికీ యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఒక దేశం తన సంకల్పం, సామర్థ్యాల బలంతో ముందుకు సాగినప్పుడే గొప్పగా ఎదుగుతుందని ఆయన అన్నారు.

# రేషన్ కార్డు అంటే ప్రజల ఆత్మగౌరవం

**– కేవలం బియ్యం ఇచ్చే సాధనం కాదన్న సీఎం రేవంత్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రేషన్ కార్డు అంటే కేవలం బియ్యం ఇచ్చే సాధనం కాదని, ప్రజల ఆత్మగౌరవం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలో శనివారం నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని విమర్శించారు. రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం ఇచ్చే సాధనం మాత్రమే కాదని, అది ప్రజల ఆత్మగౌరవానికి సంకేతమని పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రేషన్ ద్వారా నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో బిఆర్ఎస్ పరిపాలనలో పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలేదని, దొడ్డు బియ్యం ఇచ్చి పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తమ పాలనలోనే సన్న బియ్యం పంపిణీ వల్ల మార్కెట్‌లో బియ్యం ధరలు అదుపులోకి వచ్చాయని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ హయాంలోనే రైతులకు సంక్షేమం, రుణమాఫీ పథకాలు అందాయన్నారు. తమ ప్రజా పాలనలో రైతు నిజమైన రాజయ్యాడని రేవంత్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేదని, కానీ తమ ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ ఇస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని చెప్పారు. గత 37 నెలల్లో దాదాపు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులను జమ చేసినట్లు తెలిపారు. రూ.90 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేసి, ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు వెచ్చిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేయలేని రైతు రుణమాఫీని తమ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు.

### దసరా పండుగకు అక్కాచెల్లెమ్మలకు చిలకపచ్చ చీరలు

మహిళా సంక్షేమం, నిరుద్యోగ సమస్యలపై స్పందించారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, అందుకుగానూ ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు విడుదల చేశామని గుర్తుచేశారు. రాబోయే పండుగకు మహిళలకు చిలకపచ్చ చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పాలన అంటేనే ఇందిరమ్మ రాజ్యమని, ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువత ఎలాంటి మాయమాటలు, ప్రలోభాలకు గురికావొద్దని, ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు. 10 ఏళ్ల బిఆర్ఎస్, కేంద్రంలో పన్నెండేళ్ల బిజెపి పాలనను తమ రెండేళ్ల సంక్షేమ పాలనతో పోల్చి చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### అర్హులందరికీ రేషన్ కార్డులు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త రేషన్ కార్డులను అందించామని తెలిపారు. గతంలో రేషన్ ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యాన్ని 80 శాతం మంది ఉపయోగించేవారు కాదని, తమ ప్రభుత్వం రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి మరీ సన్నబియ్యాన్ని సేకరించి, ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని, కొత్త దరఖాస్తులను పరిశీలించి త్వరలోనే కార్డులు మంజూరు చేస్తామన్నారు.

# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

**ముఖ్యమంత్రి ప్రసంగంలోని కీలక అంశాలు**



జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిబింబమని ఆయన అభివర్ణించారు. జెండా ఐక్యతకు చిహ్నం, భవిష్యత్‌కు మార్గదర్శకం అని పేర్కొన్నారు. మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలి అంటూ సీఎం పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అనేది ఒక్క రోజులోనో, ఒక్కరి పోరాటంతోనో వచ్చిందని కాదని, ఎందరో అమరుల బలిదానం దీని వెనుక ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా తెలుగు నేల గర్వించ దగ్గ అల్లూరి సీతారామరాజు, జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య వంటి వారిని స్మరించుకున్నారు.

విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఎకనామిక్ రీజియన్లుగా అభివృద్ధి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రతి జిల్లా, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ విధానమని ఆయన వివరించారు. 2019–24 వరకు రాష్ట్రం విధ్వంసంపాలైందని ఆరోపించారు. అరాచక పాలన వల్ల అభివృద్ధి కుంటుపడిందని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 2024ఎన్నికల్లో ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇప్పుడు రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి వచ్చిందని, పది సూత్రాల అజెండాతో ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు.

దేశం మనకు ఏం చేసిందనే దాని కంటే, దేశానికి మనం ఏం చేయగలమని ఆలోచించాలని యువతకు సూచించారు. రానున్న 20 ఏళ్లు కష్టపడి పని చేస్తేనే స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలు సాకారమవుతాయని స్పష్టం చేశారు. సమృద్ధి స్పష్టం చేశారు. సమృద్ధి, వైభవం వైపు అడుగులు వేయడానికి ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించాలని పిలుపునిచ్చారు.

# ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను

**– షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీతో భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, “ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయను” అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్ ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు. పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి పంపించేశారని, సస్పెన్షన్‌కు ఏడాది ముందు నుంచే తనను పక్కన పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన తండ్రి కేసీఆర్‌ను తాను ఎన్నడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు. తన నూతన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. “మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు” అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సరికొత్త చరిత్ర సృష్టిస్తానని ధీమాగా చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లోనే 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.

# లోక్ భవన్‌లో గవర్నర్ ‘ఎట్ హోం’

**– సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు**




అమరావతి (ప్రశ్న న్యూస్) భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో ‘ఎట్ హోం’ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది.అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజమండ్రిలో వైద్య పరీక్షల అనంతరం పవన్ కల్యాణ్ హైదరాబాద్ వెళ్లిపోయారు.

# రాజ్‌భవన్‌లో “ఎట్ హోమ్” వేడుకలు

**– ఒక వేదికపై సీఎం రేవంత్, తెలంగాణ సీజేఐ, ప్రముఖులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా రాజీభవన్ ప్రాంగణం శనివారం సాయంత్రం ప్రముఖుల సందడితో కళకళలాడింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షర్యంలో సంప్రదాయం ‘ఎట్ హోమ్’ విందు కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు గవర్నర్ స్వయంగా సాదర స్వాగతం పలికారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, తాసనసభ స్పీకర్ గద్దం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాబ్లి, డీజీపీ సీపీ అనంత్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, బీజేపీ లోకసభ సభ్యులు ఈటల రాజేందర్, ధరణపురి అరవింద్, కాంగ్రెస్ రాజసభ సభ్యుడు వెం సరేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు, సినిమార్ అధికారులు హాజరన్నారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నేతలు, న్యాయవ్యవస్థ ప్రముఖులు, అధికార యంత్రాంగానికి చెందిన ఉన్నతాధికారులు ఒకే వేదికపై కలుసుకున్నారు. పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమకాలీన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై నేతలు పరస్పరం ముచ్చటించుకున్నారు. విందు సంధరంగా గవర్నర్ శివ ప్రతాప్ సింగ్ అతిథులను ప్రత్యేకంగా పలకరిస్తూ వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. తేనీటి విందులో పార్లమెంట్ ప్రముఖులతో కలిసి ‘ఎట్ హోమ్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాట సూర్యుని, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమం అప్పొదకర వాతావరణంలో ముగిసింది.

# దేశభక్తి స్ఫూర్తిని చాటిన సాంస్కృతిక ప్రదర్శనలు

## ఉర్రూతలూగించిన పోలీసు బైక్ స్టంట్స్



విజయవాడ(ప్రశ్న న్యూస్) 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా స్థాయి వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి, దేశం పట్ల పౌరుల బాధ్యతను ప్రతిబింబించేలా విద్యార్థులు, కళాకారులు, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పోలీసు కమిషనరేట్‌కు చెందిన డేర్ డెవిల్ పోలీసు బైక్ స్టంట్స్ ఉత్కంఠ రేకెత్తించాయి. ఘంటసాల సంగీత కళాశాల, శ్రీచైతన్య స్కూల్ (గాయత్రినగర్), ఏకేటీపీ ఎంసీ హైస్కూల్ (సత్యనారాయణపురం), చేగు స్కూల్ (జగ్గయ్యపేట), అగ్నిమాపక శాఖ బృందాలు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, కళాకారుల ప్రదర్శనలకు స్టేడియం కరతాళధ్వనులతో మార్మోగింది.

### బైక్ స్టంట్స్‌కు అగ్రస్థానం

సాంస్కృతిక ప్రదర్శనల్లో డేర్ డెవిల్ పోలీసు బైక్ స్టంట్స్ బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. ఏకేటీపీ ఎంసీ హైస్కూల్ (సత్యనారాయణపురం) బృందం ద్వితీయ స్థానం, శ్రీచైతన్య స్కూల్ (గాయత్రినగర్) బృందం తృతీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. విజేతలను మంత్రి నారా లోకేశ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు అభినందించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, కంటింజెంట్ల మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.

# తిరుపతి అభివృద్ధికి సమష్టి కృషి

## నూతన కమిషనర్‌గా ఎం. జయకృష్ణ బాధ్యతల స్వీకరణ

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, లక్ష్యంతో, సమయపాలనతో ముందుకు



తిరుపతి(ప్రశ్న న్యూస్) పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని నూతన నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్‌గా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.కుటుంబ సమేతంగా నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్న జయకృష్ణకు అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.శ్రీవారి ఆశీస్సులతో బాధ్యతలుఈ సందర్భంగా కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మునిసిపల్ విభాగంలో పనిచేయడం నిరంతర ప్రక్రియ అని, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సైకిల్‌పై 80 కి.మీ.. దేశభక్తి స్ఫూర్తి

## -తేజ రెడ్డి బృందం ర్యాలీ అభినందనీయం

## - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం(ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తేజ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 80 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. నాలుగు మండలాల మీదుగా సాగిన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న తేజ రెడ్డి టీం సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించే రోజుగా భావించాలని ఎమ్మెల్యే సూచించారు. కుల, మత, ప్రాంత, లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.80 కిలోమీటర్ల సుదీర్ఘ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ యువతకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యత, ఐక్యత వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేకంగా అభినందించారు.

# దసరా నాటికి అన్నదాన భవనం.. ప్రసాదాల కేంద్రం

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అందుబాటులోకి తెచ్చేలా తుది పనులు



విజయవాడ(ప్రశ్న న్యూస్) ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం చేపట్టిన కీలక అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. రానున్న శరన్నవరాత్రి ఉత్సవాల నాటికి నూతన అన్నదాన భవనం, ప్రసాదాల తయారీ (పోట్టు) భవన సముదాయాలను భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ అధికారులు, పాలకమండలి లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రారంభానికి సిద్ధమవుతున్న ఈ భవనాల్లో జరుగుతున్న తుది పనులను శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.కె. సీనా నాయక్, పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈఈ రమాదేవి సంయుక్తంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు.నూతన అన్నదాన భవనం, ప్రసాదాల తయారీ కేంద్రంలోని అంతర్గత మౌలిక వసతులను అధికారులు పరిశీలించారు. విద్యుద్దీకరణ, శానిటేషన్, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈఓ సీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నూతన భవనాలను ఉత్సవాల లోపే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. తుది మెరుగులు, విద్యుత్, పారిశుధ్య తదితర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఈఈ రమాదేవి, ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు.శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ భారీగా ఉండే నేపథ్యంలో అన్నదానం, ప్రసాదాల తయారీ వంటి సేవలకు అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయడంపై అధికారులు దృష్టి సారించారు. కొత్త భవనాలు అందుబాటులోకి వస్తే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఉత్సవాలకు ముందే అవసరమైన పనులన్నింటినీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## అంతర్జాతీయ శాస్త్రీయ యోగ చికిత్స గురువు చంద్రకాంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని సనత్ నగర్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇంటర్నేషనల్ సైంటిఫిక్ ప్రాణిక్ యోగ చికిత్స గురువు, తెలంగాణ వైద్య రత్న జి.చంద్రకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జి.చంద్రకాంత్ సౌత్ ఇండియా మొట్ట మొదటి శాస్త్రీయ యోగ గురువు. మన దేశ పూర్వ ప్రధాన మంత్రులు నెహ్రూ, ఇందిరా గాంధీ లకు యోగ విద్య నేర్పించిన ధీరేంద్ర బ్రహ్మ చారి శిష్యుడు జి.చంద్రకాంత్. వారు చేతన శాస్త్రీయ యోగ, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ స్టడీస్, హైద్రాబాద్ కు డైరెక్టర్ గా ఉన్నారు. వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతున్న వారికి శాస్త్రీయ యోగ చికిత్స , ప్రాణిక్ హీలింగ్ ద్వారా నయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ పరిరక్షణ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వీడీసీ,జీపీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కేంద్రంలో దమ్మన్నపేట గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వీడీసీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీడీసీ చైర్మన్ అతుకుల పెద్ద సాయన్న,గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో



పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు త్రివర్ణ జెండాలను చేతపట్టి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.భారత్ మాతాకీ జై,జై జవాన్,జై కిసాన్ అంటూ దేశభక్తి నినాదాలతో గ్రామం మారుమోగింది. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ అతుకుల పెద్ద సాయన్న,సర్పంచ్ వసంత రమేష్, ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్, ఉమేందర్, ఆశన్న, పి గంగాధర్,గంగ మోహన్, లింబద్రి, సాయిబాబా,హెచ్ ఎం రాంచందర్, ప్రైమరీ హెచ్ఎం నవీన్, అనిల్ కుమార్, రమణ రావు, రాజేశ్వర్, అజయ్ కుమార్, రాజా రెడ్డి, అనురాధ, దుర్గాదేవి,జీపీ సెక్రటరీ శేఖర్,సుదర్శన్ నల్ల,సి హెచ్ నవీన్, గుండ్ల మోహన్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిట్రాంజ్‌కు 10 ఏళ్ల ప్రస్థానం..

## - ఏఐ ఆధారిత వృద్ధిపై ఫోకస్

బిజినెస్ టెక్నాలజీ, ఈఆర్పీ సేవల సంస్థ బిట్రాంజ్ పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడ పార్క్ హోటల్ లో 'ఈఆర్పీ అమలులో ఏఐ పాత్ర' అంశంపై ప్యానెల్ చర్చ నిర్వహించింది. ఏఐ, క్లౌడ్, ఆటోమేషన్, డేటా అనలిటిక్స్ రంగాల్లో మరింత విస్తరించాలని సంస్థ నిర్ణయించింది. రెండో దశాబ్దంలో ఏఐ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు బిట్రాంజ్ మేనేజింగ్ డైరెక్టర్ షేకర్ పాషా తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లలో కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, టెక్నాలజీ రంగంలో నమ్మకమైన భాగస్వామిగా ఎదగడమే లక్ష్యమన్నారు.

# గౌరవెల్లి పై ఎన్జీటీ కేసు రద్దు చేయించడంలో ప్రభుత్వం విఫలం

## - హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్



**హుస్నాబాద్** హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన గౌరవెల్లి రిజర్వాయర్ పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు.శనివారం హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచినా స్థానికంగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయాడని విమర్శించారు. ముంచుకొస్తున్న కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఎన్జీటీ కేసును ఎత్తివేయించి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయి అన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపే బాధ్యతను మంత్రి పొన్నం తీసుకోవాలని సూచించారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును పూర్తిచేసి ట్రయల్ రన్ కూడా చేసి నీళ్లు నింపామని చెప్పారు. ఇప్పుడు ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రాజెక్టు పూర్తి కావడం తట్టుకోలేక కొందరిని ఉసిగొలిపి ఎన్జీటీలో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. వాళ్లు వేయించిన కేసులు ఇప్పుడు వారి మెడకే చుట్టుకున్నాయని ఎద్దేవా చేశారు.కేవలం పర్యావరణ అనుమతుల కేసులు కోర్టు కొట్టి వేయడంతోనే పటాకాలు కాల్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు.ఇకముందు పర్యావరణం, ఎన్జీటీ అనుమతులపై కోర్టుకు రావద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అనేది గమనించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లోను, ప్రధాన సమస్యల పరిష్కారం లోను ఇక్కడి నాయకులు దృష్టి సారించడం లేదని అన్నారు. రహదారుల్లో బొమ్మలు పెట్టి అక్కడక్కడ పార్కులు కట్టి కేవలం పై మెరుగులకు సంబంధించిన పనులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇప్పటికైనా మేడ్ మానేరు తోటపల్లి ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు..దేవాదుల, కాకతీయ కాలువ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్వరలోనే గౌరవెల్లి రిజర్వాయర్ ను కూడా నింపి అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్ మండలాలకు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రిని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే తాగునీటి సమస్యల పై ప్రజలు చేసే ఆందోళనలు, ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్ ఎల్ సి కెనాల్‌కు సాగు , తాగు నీరు ఇచ్చి రైతులను కాపాడాలి

- ఎల్ ఎల్ సి కెనాల్ పట్ల కూటమి నాయకుల వైఖరి ఏమిటిది.
- మన రైతుల బాధలు, కష్టాలు జిల్లా కలెక్టర్ కు ఇరిగేషన్ అధికారులకు పట్టదా!!!
- రైతు సంఘం డిమాండ్.

**కౌతాళం** :కర్నూలు జిల్లా కు జీవనాధారమైన ఎల్ ఎల్ సి కెనాల్ కింద సాగు చేసుకుంటున్నా రైతుల బాధలు ,కష్టాలు జిల్లా కలెక్టర్ కు , కూటమి నాయకులకు ,ఇరిగేషన్ అధికారులకు పట్టదా అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య ప్రశ్నిస్తున్నాడు. రైతు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు ఎల్ ఎల్ సి కెనాలకు వెంటనే నీళ్లు వదిలి కర్నూలు జిల్లా రైతులను రక్షించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్బీ నో ప్రభావం వల్ల వర్షాలు చాలా తక్కువగా కురిసినాయి. అయినా రైతులు పొలాల్లో వేసిన విత్తనాలు సరిగ మొలకెత్తక పోవడంతో రైతులు మూడు ,నాలుగు సార్లు విత్తనాలు వేసిన పొలంలో పంట సరిగా లేదని ఆయన అన్నారు. డ్యాం పై భాగంలో అధిక వర్షాలు రావడం వల్ల డ్యామ్ పూర్తిగా నిండినది. ప్రస్తుతం 90 టీఎంసీలు పైగానే డ్యామ్ లో నీళ్లు నిలవ ఉన్నాయి.

25 క్యూసెక్కులు నీళ్లు వచ్చి డ్యామ్ లో చేరుతున్నాయి. కానీ మన కూటమి నాయకులకు ,జిల్లా కలెక్టర్ ,ఇరిగేషన్ అధికారులు నిద్రపోతున్నారా అని ఆయన ఆవేదన చెందారు.ఇప్పటివరకు మన ఇండెంట్ ఇవ్వలేదు అంటే బోర్డు పరిధిలో ఉన్న మన ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నట్లు ఆయన అన్నారు.,కర్ణాటకకు కావలసిన 650 క్యూసెక్కులు నీళ్లు డ్యాము నుంచి వదిలినారు.ఆ నీళ్లను కర్ణాటక రైతులు కాలువ మీద వచ్చి నిన్న మా నీళ్లు ఆంధ్ర రైతులు వాడుకోవడానికి హక్కు లేదంటూ కాలువకు ఇసుక సంచులు వేసి నీళ్లను కిందకు పోకుండా నిలిపి వేసినారు. కూటమి నాయకులు ఇంటింటి తిరుగుతూ మేము అభివృద్ధి చేసినాము ,ప్రజల పట్ల, రైతుల పట్ల మేము సేవ చేయడానికి ఉన్నామని ప్రగల్భాలు పలికిన నాయకులు ఎక్కడున్నారని ఆయన అన్నారు.కావున వెంటనే స్పందించి కూటమి నాయకులు, జిల్లా కలెక్టర్ ,ఇరిగేషన్ అధికారులు బోర్డు పరిధిలో ఉన్న అధికారులతో మాట్లాడి మన ఇండెంట్ ఇచ్చి వెంటనే మనకు రావలసిన వాటా డ్యాము నుంచి నీళ్లు వెంటనే వదిలి రైతుల ప్రాణాలను కాపాడాలని ఆయన అన్నారు.ఈ రాస్తా రోకో కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు హనుమం

# హస్తకళలకు ఊతం.. ముడి కలపకు భరోసా

- రాష్ట్రవ్యాప్తంగా క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు ప్రారంభం
- 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు తీరనున్న కలప కొరత
- రాజమహేంద్రవరంలో కేంద్ర వుడ్ బ్యాంకును ప్రారంభించిన: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



రాజమహేంద్రవరం(ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని హస్తకళల పరిరక్షణ, కళాకారులకు అవసరమైన ముడిసరుకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు అందుబాటులోకి వచ్చాయి. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ధవళేశ్వరం వద్ద అటవీశాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన హస్తకళల క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన వుడ్ బ్యాంకులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ వుడ్ బ్యాంకుల ద్వారా రాష్ట్రంలోని సుమారు 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకైన కలప కొరత సమస్య నుంచి ఉపశమనం లభించనుంది. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, మాధవమాల, శెట్టిగుంట కళాకృతులు, బొబ్బిలి వీణల తయారీ కళాకారుల కోసం ఆయా ప్రాంతాల్లో వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేశారు.

### ధవళేశ్వరంలో 30 క్యూబిక్ మీటర్ల కలప

రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఐదేళ్లకు సరిపడే స్థాయిలో కలపను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ముడిసరుకు కొరత కారణంగా సంప్రదాయ హస్తకళల తయారీలో ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించడమే వుడ్ బ్యాంకుల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. నాణ్యమైన కలప అందుబాటులో ఉండటంతో కళాకారులు తమ వృత్తిని నిరంతరంగా కొనసాగించేందుకు అవకాశం ఏర్పడనుంది.

### కళాకారులతో ముచ్చటించిన పవన్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సతీమణి అన్నా కొణిదెలతో కలిసి వుడ్ బ్యాంకులో నిల్వ ఉంచిన కలపను పరిశీలించారు. వివిధ క్లస్టర్లకు చెందిన కళాకారులు తయారు చేసిన కళాకృతులను తిలకించారు. ప్రతి స్టాల్ వద్ద కళాకారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాకృతుల తయారీ విధానం, ఉపయోగించే ముడిసరుకు, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. కళాకారులు తయారు చేసిన ప్రతి బొమ్మకు ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కళాకారుడి వివరాలు, కళాకృతి తయారీ విధానం తదితర అంశాలను పరిశీలించారు. కళాకారుడి గుర్తింపుతో పాటు ఉత్పత్తి వివరాలను వినియోగదారులకు అందించే విధానం హస్తకళలకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.

కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నీటిపారుదల సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ జ్యోతి, కన్జర్వేటర్ ఎన్. నాగేశ్వరరావు, ఇతర అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) దేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యంలో శ్రీశైలంలోని హమాలీ వర్కర్స్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం శ్రీశైలంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపనతో ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి హమాలీ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు ఎం. మల్లికార్జున అధ్యక్షత వహించారు. అనంతరం హమాలీ వర్కర్స్ కార్యదర్శి మునిపాటి చిన్న మారెన్న మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. ఈ వేడుకలో ఎం. బాలరాజు, బి. వెంకట స్వామి, జి. మల్లికార్జున, ఆవులయ్య, రంగస్వామి, మౌలాలి, చిన్నగంగులు, శ్రీనివాసులు, మూగెన్న, మనోహరు, హనుమంత రెడ్డి, ఎల్ల స్వామి, టి. మల్లయ్య, టి. చిన్న స్వాములు, చిన్న భీమలింగడు, గోవిందు, నారాయణ తదితర హమాలీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



విజయవాడ(ప్రశ్న న్యూస్) ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ రాజగోపురం ప్రాంగణంలో దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గత ఏడాది కాలంలో దేవస్థానం సాధించిన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించగా, సంప్రదాయ పాఠశాల, గాంధీనగర్ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు, ఇంజనీరింగ్, పరిపాలనా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమంలో అందరికీ సమున్నత స్థానం

- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పార్వతీపురం(ప్రశ్న న్యూస్) అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పేదలు, బలహీన వర్గాలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు దళాల కవాతు, మార్చ్‌ఫాస్ట్, బ్యాండ్ ప్రదర్శనతో వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మాధురి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కెబీఎం. సింగ్, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్ పథక సంచాలకులు సీహెచ్. ప్రభావతి, డా. టి. కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి. విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి. ప్రసూన, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, జిల్లా అగ్నిమాపక దళ అధికారి పి. సింహాచలం, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## కీసర శ్రీనివాస్‌నగర్‌లో ఘనంగా జెండా ఆవిష్కరణ

### మువ్వన్నెల జెండాకు వందనం చేసిన కాలనీ వాసులు



కీసర(ప్రశ్న న్యూస్ ) కీసర డివిజన్––1 పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుంద్రు రాకేష్ ఆధ్వర్యంలో కాలనీ పార్కు ఆవరణలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు.

### కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం: పుంద్రు రాకేష్

ఈ సందర్భంగా పుంద్రు రాకేష్ మాట్లాడుతూ శ్రీనివాస్‌నగర్ కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను కాలనీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి

### కాకినాడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



కాకినాడ(ప్రశ్న న్యూస్ ) స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
జాతీయ గీతాలాపన అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉప ముఖ్యమంత్రి సతీమణి అన్నా కొణిదెల కూడా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

### ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ, పోలీసు దళాల గౌరవ వందనం, శకటాల ప్రదర్శన, జాగిలాల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ దేశభక్తి భావాన్ని చాటేలా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుని రాజశేఖరం, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, నిమ్మకాయల చిన్నరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ తలాటం నాగవెంకట సత్య, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి పునరంకితం కావాలి

### యువత, మహిళలు, రైతులు తమ సంకల్పాన్ని దేశ ప్రగతికి

### వినియోగించాలి: కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు(ప్రశ్న న్యూస్) లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛాయుత భారతదేశమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గుంటూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పెల్లి మాణిక్యరావుతో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు, ఆంధ్రప్రదేశ్, భారతదేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన లక్షలాది మంది సమరయోధుల సేవలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.

### ఎన్నో రంగాల్లో అగ్రగామిగా భారత్

80 ఏళ్ల స్వతంత్ర భారతదేశ ప్రస్థానంలో దేశం అనేక రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించిందని పెమ్మసాని పేర్కొన్నారు. ఎగుమతులు, రక్షణ, వైమానిక రంగం సహా శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో భారత్ ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తోందన్నారు.
దేశం సాధించిన ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. యువతలో ఉన్న ప్రతిభ, శక్తి, ఆలోచనా విధానాన్ని దేశ అభ్యున్నతికి వినియోగించాలని పిలుపునిచ్చారు.

### అందరి అభివృద్ధే దేశ ప్రగతి

యువతతో పాటు మహిళలు, రైతులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర సహాయ మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు, వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, మైనారిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మద్దిరాల మేని, టీడీపీ నాయకులు ముత్తినేని రాజేష్, వేములపల్లి శివరామకృష్ణ ప్రసాద్ (బుజ్జి), చిట్టాబత్తిన చిట్టిబాబు, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాచారం పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం ప్రాంతంలోని నాచారం పెయింటర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అలాగే న్యూ అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లోనూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మేడల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. నాచారం పెయింటర్ యూనియన్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, చింత మధు, వేర్పుల సుమన్, నర్సింగ్, మందుల మల్లేష్, మోతె సురేష్ ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు. న్యూ అంబేద్కర్ నగర్ కార్యక్రమంలో నజీర్ పాషా, నాచారం పెయింటర్ యూనియన్ నాయకులు చింత మధు, వేర్పుల సుమన్, ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ, నాచారం ఆటో యూనియన్ నాయకులు తాటికాయల కుమార్, శాంతం రమేష్, రవి, బిక్షపతి మరియు న్యూ అంబేద్కర్ నగర్, నాచారం ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ఆర్‌జీకే కాలనీ వాసులకు స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత

### పంపిణీ చేసిన ఈగ శ్వేత రాజు ముదిరాజ్, ముప్పరామారావు, ప్రసాద్ గౌడ్



కీసర( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఆర్‌జీకే కాలనీ రేషన్ షాప్ నంబర్––23 డీలర్ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌జీకే కాలనీ వాసులకు స్మార్ట్ రేషన్ కార్డులను మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బి–బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఫోర్త్ డివిజన్ దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముప్పరామారావు, కీసరగుట్ట ట్రస్ట్ మాజీ బోర్డు మెంబర్ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని తెలిపారు.

## ఆత్మవిశ్వాసం.. సరైన మార్గదర్శకత్వంతో విజయపథం

పట్టుదల, అంకితభావం కలిగిన ప్రతీ మహిళకు తాను సాధించిన విజయం అంకితమని మిసెస్ తెలంగాణ 2026 టైటిల్ విజేతరీతూ అగర్వాల్ అన్నారు. నగరంలోని నిజాంపేట ప్రాంతానికి చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్ రీతూ అగర్వాల్ ఇటీవల కొచ్చిలో ఓ సంస్థ నిర్వహించిన మిస్ సౌత్ ఇండియా, మిసెస్ సౌత్ ఇండియా పోటీల్లో పాల్గొని ప్రాంతీయ టైటిల్ అయిన మిసెస్ తెలంగాణ 2026ను దక్కించుకుంది. ఈ సందర్భంగా బంజారాహిల్స్లో రీతూ అగర్వాల్ విజయోత్సవ సక్సెస్ మీట్) కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో తెలంగాణ ఇకత్ బ్రాండ్ అంబాసిడర్ రష్మీ ఠాకూర్ ప్రత్యేక అతిథిగా పాల్గొని వివిధ రంగాల ప్రముఖులతో కలిసి రీతూని సత్కరించి అభినందనలు తెలిపారు. రీతూ అగర్వాల్ మాట్లాడుతూ... ఆత్మ విశ్వాసంతో పాటు సరైన మార్గదర్శకత్వం విజయానికి చేరుస్తుందని అభిప్రాయపడ్డారు. తన ప్రస్థా నంలో ఎదురైన అనుభవాలను వివరించారు. లక్ష్మికా గోల్డ్ అండ్ డైమండ్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ శారద, గ్లామోరా సంస్థ వ్యవస్థాపకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 15న గజ్వేల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంగాపూర్ రోడ్ లోని మతిన్ భాయ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసీ డైరెక్టర్ వహీద్, ఎండీ షకీల్ భాయ్, నాయిని యాదగిరి, మొనగారి రాజు, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మతిన్, ఎండీ జాంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం

**- మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని దబిల్ పూర్ గ్రామంలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత రాజ మల్లారెడ్డి పదిమంది ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా రాజ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. గత 20 ఏళ్ల నుండి పేద ఉత్తమ విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అంకితభావంతో విద్యను అభ్యసించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్పనా మాణిక్యం, నాగరాజు అశోక్, హరి, మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పంద్రాగస్టు సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్న మాజీ సర్పంచ్, బి ఆర్ఎస్ నేత రాజ మల్లారెడ్డిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# సీఎం అకాడమీ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సూరారం లోని సీఎం అకాడమీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు, ఆ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ కిషోర్ కుమార్ జండా ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, మహాత్మా గాంధీ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు వంటి ఎంతోమంది మహనీయుల పోరాటాలు ప్రాణ త్యాగాల ఫలితంగా ఈ స్వాతంత్రం వచ్చిందన్నారు. ఆ మహనీయుల ధైర్యాన్ని ఆదర్శాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని. నిజమైన స్వాతంత్రం అంటే కేవలం స్వేచ్ఛను అనుభవించడమే కాదు సమాజం పట్ల బాధ్యతగా ఉండడం అని విద్యార్థులు క్రమశిక్షణ,నిరంతర శ్రమ మరియు నిజాయితీని తమ జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని చదువు, సాంకేతికత,ఆవిష్కరణలు మరియు క్రీడల వంటి వివిధ రంగాలలో విద్యార్థులు రాణిస్తూ దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న గొప్ప దేశం కుల మత ప్రాంతీయ భేదాలను పక్కనపెట్టి అందరిని గౌరవించడం సోదర భావాన్ని పెంపొందించుకోవడం విద్యార్థుల ప్రాథమిక కర్తవ్యం అని పేర్కొన్నారు. ,చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చెట్లను నాటడం నీటిని విద్యుత్తు ను వృధా చేయకపోవడం కూడా దేశసేవ అని పేదరికం, నిరక్షరాస్యత వంటి సమస్యలు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం అకాడమీ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ జిల్లా ఘనపూర్ లో ని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రొఫెసర్ కె శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ వారు జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం సంస్థ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించి రెపరెపలాడుతున్న జాతీయ జెండాకు గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె శివరామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయి వాటి మధ్య ఉన్న విభేదాలను అడ్డుపెట్టుకొని బ్రిటిషర్లు మనపై పై చేయి సాధించి మొత్తం భారతదేశాన్ని పరిపాలించారని వివరించారు. ఇందుకు ప్రధానంగా భారతీయుల అనైఖ్యతే కారణమని అన్నారు. చివరకు వాస్తవాలను అవగతం చేసుకొన్న సామాన్య ప్రజలు స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించి విజయాన్న సాధించారని తెలిపారు. అనంతరం మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మడికల్ సైన్సెస్ తో పాటూ నర్సింగ్, మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ కళాశాల, ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులు కలసి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి దేశ భక్తిని చాటే ప్రయత్నం చేశారు. అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్రొఫెసర్ కె శివరామకృష్ణతో పాటూ డా. దేవేంద్ర సింగ్ నేగి, ప్రిన్సిపాల్, డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్; శ్రీ ఐనిష్ మర్చంట్, మెడిసిటి హాస్పిటల్స్; డా మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్, అకడమిక్స్, డా. గీత, మెడికల్ డైరెక్టర్, మెడిసిటి హాస్పిటల్స్ తో పాటూ పలు వైద్య విభాగాధిపతులు, వైద్యేతర విభాగాలకు చెందిన సిబ్బంది, నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది, వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థి మరియు విద్యార్ణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాస్ రేగడిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

మేడ్చల్ సర్కిల్ గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని బాసు రేగడిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు మాజీ కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బాల నాగరాజు మాథ్యాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని కోరారు. చెడు అలవాట్లను మానుకొని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, కాంగ్రెస్ సీనియర్ నేత మారేపల్లి సుధాకర్,బిక్షపతి, భాస్కర్ కుమార్ ఐలయ్య గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతిభకు పట్టం కట్టిన ప్రశంసా పత్రం

**డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ బి. మౌనికకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘన గౌరవం**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా: విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత కనబరిచిన డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి బి. మౌనిక కు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం అరుదైన గౌరవాన్ని అందించింది. 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 2025-26 సంవత్సరంలో ఆమె అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ (ప్రశంసా పత్రం) అందజేశారు.

## సేవకు గుర్తింపు.. ప్రతిభకు ప్రశంస

ప్రభుత్వ శాఖలో బాధ్యతాయుతమైన పదవిలో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం, ఔషధాల నాణ్యతకు సంబంధించిన విధుల్లో నిబద్ధతతో పనిచేయడం ఎంతో కీలకం. అలాంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినందుకు మౌనికకి ఈ ప్రశంసా పత్రం లభించడం ఆమె సేవలకు లభించిన గౌరవంగా చెప్పవచ్చు.

## 'ప్రశంసా పత్రం' కేవలం ఒక సర్టిఫికెట్ మాత్రమే కాదు..

తన విధులను నిజాయితీగా, అంకితభావంతో నిర్వర్తించిన ఉద్యోగికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహం. మరింత ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించేందుకు ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది.

## స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రత్యేక గౌరవం

దేశ స్వాతంత్ర్యాన్ని స్మరించుకునే పవిత్రమైన రోజున ప్రభుత్వ సేవలో ప్రతిభ కనబరిచిన అధికారులను గుర్తించి సత్కరించడం అభినందనీయం. అదే క్రమంలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ బి. మౌనిక కు ఈ గౌరవం దక్కడం విశేషం. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ తరఫున అందజేసిన ఈ ప్రశంసా పత్రం ఆమె సేవా ప్రయాణంలో ఒక ముఖ్యమైన గుర్తింపుగా నిలిచింది.

# సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) గుండ్ల పోచంపల్లి డివిజన్ మైసమ్మగూడ లోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ సెక్రటరీ టీ.వి. రెడ్డి డైరెక్టర్లు సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. వెంకట రావు , అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవ, బాధ్యతాయుత పౌరసత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు( పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులై న ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, , డిఇఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఖేత్రంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్ ) దేవస్థానంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది, శివసేవకులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల , అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. తరువాత కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు జాతీయభావాలను జోడించి దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. దేవస్థానం అభివృద్ధిలో ఉద్యోగులే ఎంతో కీలకపాత్రవహిస్తారన్నారు. కార్యక్రమములో చివరగా పురస్కారానికి ఎంపికచేయబడిన దేవస్థానం ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందజేశారు. మొత్తం 66 మంది ఉద్యోగులకు పురస్కారాలు అందజేయబడ్డాయి. పలువురు శాశ్వత, ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది ఈ పురస్కారాలు పొందినవారిలో ఉన్నారు.

# మహనీయుల త్యాగాలను మరవొద్దు: మల్లేష్ కురుమ

**దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి త్యాగాలు చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మల్లేష్ కురుమ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి సేవలను భవిష్యత్ తరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏఐవిఎఫ్ మహిళా వింగ్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ నమోజు నాగలక్ష్మి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దేశ స్వాతంత్ర్య స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, గిరి ,చందు ,టిల్లు, కృష్ణ, మహేష్ ,చోటు ,వెంకట్, ప్రవీణ్, రమేష్ ,అర్జున్, మల్లికార్జున్ ,అభిలాష్, వెంకట్, శివ, శ్రీశైలం ,శ్రీనివాస్, కొమురయ్య, యాదగిరి, ముత్యాలు, పాక రేణుక, సరిత, లతా ,మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో ఉత్సాహభరితంగా సాగింది.

# ‘వదలా’ మూవీ రివ్యూ!!

జగపతిబాబు – లయ కాంబినేషన్ లో రూపొందిన సినిమానే ‘వదలా’. సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమా, జులై 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. జగపతిబాబు – లయ కాంబినేషన్ లో చాలాకాలం తరువాత వచ్చిన సినిమా కావడంతో, ఆడియన్స్ లో ఆసక్తి నెలకొంది. టైటిల్ పరంగా కూడా ఈ సినిమా అందరిలో కుతూహలాన్ని పెంచింది. అలాంటి ఈ సినిమా ఈ నెల 14వ తేదీ నుంచి ‘అమెజాన్ ప్రైమ్’లో అందుబాటులోకి వచ్చింది. యోగి (జగపతిబాబు) ఒక శ్రీమంతుడు .. మంచి పేరున్న డాక్టర్. భార్య ప్రియ (లయ) పిల్లలు అప్పూ .. చింటూ .. ఇదే అతని ఫ్యామిలీ. ప్రియ తండ్రి కూడా వాళ్లతో పాటే ఉంటూ ఉంటాడు. కాకపోతే ఆయన అనారోగ్య కారణాల వలన, వీల్ చైర్ కి పరిమితమై ఉంటాడు .. మాట్లాడలేడు కూడా. యోగి – ప్రియ అన్యోన్య దాంపత్యం గురించి ఆ అపార్టుమెంటులో అందరికీ తెలుసు. ఒక రోజున ప్రమాదానికి గురైన ‘అముద’ (హృతిక శ్రీనివాస్)ను, యోగి తన హాస్పిటల్ కి తీసుకొస్తాడు. దగ్గరుండి ఆమెకి ట్రీట్మెంట్ చేయిస్తాడు. ఆ తరువాత యోగి ఇంటికి ఎదురు ఫ్లాట్ లోనే ఆమె దిగుతుంది. యోగి భార్యాపిల్లలతో పరిచయం పెంచుకుని, ఆ ఫ్యామిలీకి ‘అముద’ మరింత చేరువవుతుంది. యోగి – ప్రియ ప్రేమగా ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోతుంది. వాళ్లకి ఆనందాన్ని దూరం చేయాలని నిర్ణయించుకుంటుంది. ప్రియ తండ్రిని భయపెడుతూ ఉంటుంది. కొత్త ఫోన్ నంబర్లతో యోగికి మెసేజ్ చేయడం .. బొకేలు పంపించడం .. పెయింటింగ్స్ పంపించడం చేస్తుంటుంది. దాంతో యోగిపై నిదానంగా ప్రియకి అనుమానం పెరగడం మొదలవుతుంది. ఇదిలా ఉండగా, పదేళ్ల క్రితం ‘దీపావళి’ పండుగ రోజున సిలిండర్ పేలడం వలన చనిపోయిన నివాస్ (అవసరాల శ్రీనివాస్) ఫ్యామిలీకి సంబంధించిన కేసులో మళ్లీ కదలిక మొదలవుతుంది. ఆ కేసుకి సంబంధించిన ఒక ‘క్లూ’ పోలీస్ ఆఫీసర్ పద్మాకర్ కి తెలుస్తుంది. నివాస్ ఎవరు? ఆయన ఫ్యామిలీ అంతా కాలిపోవడానికి కారకులు ఎవరు? యోగికి ‘అముద’ ఎందుకు దగ్గరవుతుంది? ప్రియ ఆమె పిల్లలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది కథ. దీపావళి రోజున జరిగిన బ్లాస్టింగ్ లో ఒక ఫ్యామిలీ అంతా చనిపోవడం గురించిన ఇన్వెస్టిగేషన్ నడుస్తుంటుంది. పోలీస్ ఆఫీసర్ పద్మాకర్ తన దర్యాప్తును కొనసాగిస్తూ ఉంటాడు. అలాంటి పరిస్థితులలోనే యోగి –ప్రియ అనే ఇద్దరు దంపతుల మధ్యలోకి ‘అముద’ అనే పాత్ర రావడంతో, ఈ కథ పట్ల ఆడియన్స్ కి ఆసక్తి పెరుగుతుంది. ఆ బ్లాస్టింగ్ కి .. ఈ ఫ్యామిలీకి మధ్య ఉన్న సంబంధం ఏమిటా? అనే ఒక ఆలోచన ఆడియన్స్ ను



వెంటాడుతూ ఉండేలా దర్శకుడు స్క్రిప్ట్ రాసుకున్నాడు. యోగి తనకి మాత్రమే దక్కాలనే ఆలోచనతో ‘అముద’ ముందుకు వెళుతుంటుంది. ఆమె ఉద్దేశం ఏమిటి? అనేది ఈ కథలో కీలకంగా మారుతుంది. ఆ విషయం తెలుసుకోవడం కోసమే ఆడియన్స్ వెయిట్ చేస్తుంటారు. పెళ్లైన కొంతకాలానికి వేరేవారితో నడిచే ప్రేమవ్యవహారం చుట్టూ ఈ కథ నడవబోతుందని ప్రేక్షకులు అనుకుంటారు. అలాంటి ఆలోచనను రేకెత్తిస్తూ దర్శకుడు సన్నివేశాలను అల్లుకుంటూ వెళ్లాడు. డబ్బున్న వివాహితుడి పట్ల మనసు పారేసుకున్న యువతి చుట్టూ తిరిగే కథగా ప్రేక్షకులు భావిస్తారు. కానీ దర్శకుడు ఇక్కడే ఈ కథను మలుపు తిప్పాడు. అయితే ఆ మలుపు ఆడియన్స్ కి ఆశ్చర్యాన్ని కలిగించకపోగా, ఇబ్బందిని కలిగిస్తుంది. ఆడియన్స్ గెస్ చేయని విధంగా కథను మలుపు తిప్పడం ఎప్పుడూ థ్రిల్ చేస్తుంది. అయితే ఆ మలుపు సబబుగా .. సహజత్వానికి దగ్గరగా అనిపించాలి .. ఎబ్బెట్టుగా అనిపించకూడదు. ఈ కథలోని ట్విస్ట్ అలాగే అనిపిస్తుంది. ‘వదలా’ అనే టైటిల్ మన కంట్లోపడగానే ఇదేదో హారర్ టచ్ ఉన్న సినిమా అనుకోవడం సహజం. లేదంటే శాడిజంతో ఒక అమ్మాయిని వేధించడం చుట్టూ తిరిగుతుందేమో అనుకోవడం కూడా జరుగుతుంది. ఇక ఆస్తిపాస్తులపై ఒక యువతీ కన్నేసి, శ్రీమంతుడిని ట్రాప్ లోకి లాగడమేమో అనుకోవడం కూడా సహజమే. కానీ ఈ సినిమాను చూసిన తరువాత, ఈ టైటిల్ కరెక్ట్ కాదేమో అనిపిస్తుంది. ఒక డాక్టర్ గా ‘అముద’ పాత్ర విషయంలో యోగి తీసుకునే కేర్ అతిగా ఉంటుంది. ఏ రకంగాను హాని తలపెట్టలేని యోగి మామగారి పాత్రను ‘అముద’ హింసించడం కూడా అర్థం లేని పనిగా కనిపిస్తుంది. ఇక తమ వివాహ వార్షికోత్సవం రోజున యోగి పట్ల ‘ప్రియ’ సీరియస్ కావడం కూడా కృతకంగా అనిపిస్తుంది. తనకి దొరికిపోయిన ‘అముద’ను ఆమె ఫ్లాట్ కి పోలీస్ ఆఫీసర్ పద్మాకర్ తీసుకుని వెళ్లడం సహజత్వానికి దూరంగా నిలుస్తుంది. ఇలాంటి సన్నివేశాలు కథలో ఇన్వాల్వ్ కాకుండా అడ్డుపడుతూ ఉంటాయి. జగపతిబాబు – లయ – హృతిక శ్రీనివాస్ నటన ఆకట్టుకుంటుంది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఫరవాలేదు.

కథగా చూసుకుంటే పాతదే. స్క్రీన్ ప్లే పరంగా చూసుకున్నా రొటీన్ గానే ఉంటుంది. ‘ఓహో అదా విషయం’ అని ప్రేక్షకులకు ఎక్కడి నుంచి అయితే అనిపిస్తుందో, అక్కడి నుంచి ఆ తరువాత ఏం జరుగుతుందనేది ఆడియన్స్ కనిపెట్టేస్తూ ఉంటారు. అందుకు తగినట్టుగానే సన్నివేశాలు వచ్చి పడుతుంటాయి. చాలావరకూ కథ నాలుగు గోడల మధ్యనే లాగించేస్తూ వెళ్లారు. ఉద్దేశ పూర్వకంగా గతాన్ని వర్తమానంతో కలిపి చూపించేయడం కూడా కాస్త అయోమయాన్ని కలిగిస్తుంది. ‘వదలా’ అంటే ఆ స్థాయిలో వెంటాడే కథాకథనాలు ఉండాలి. కదలకుండా బలంగా పట్టుకునే పాత్రలు ఉండాలి. పకడ్బందీ స్క్రీన్ ప్లేతో కూడిన సన్నివేశాలతో పట్టుకోవాలి. కానీ ఆ స్థాయిలో ఈ కంటెంట్ ప్రభావితం చేయలేదనే చెప్పాలి.

# దేశభక్తిని మేల్కొలిపే ప్రేమకథ



సీనియర్ దర్శకుడు పీఎన్ రామచంద్రరావు కొంత విరామం తర్వాత స్వీయ దర్శకత్వంలో నిర్మించిన పేట్రియాటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘పహల్గాం లవ్‌స్టోరీ’. కృష్ణమోహన్, చిత్రశుక్ల జంటగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 21న థియేట్రికల్ రిలీజ్ కానున్నది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. జమ్ము కాశ్మీర్‌లోని అందమైన, అరుదైన లొకేషన్స్‌లో సినిమాను తెరకెక్కించామని, ఇది కేవలం వినోదం కోసమే తీసిన సినిమా కాదని, దేశభక్తిని మేల్కొలిపే జాతీయ సమస్యను ఇందులో చూపిస్తున్నామని దర్శకనిర్మాత పీఎన్ రామచంద్రరావు తెలిపారు. సుమన్, పూజా బిస్త్, జయప్రకాశ్ నారాయణ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: గాయత్రి కళాచిత్ర.

# ప్రతిరోజూ కొత్తగా ఉంది



అగ్ర నటి సమంత హాలిడే ట్రిప్‌కి రెడీ అవుతున్నారు. తన ప్రెగ్నెన్సీకి చెందిన ప్రతి క్షణాన్నీ ఆస్వాదించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారామె. ఎప్పుడూ సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే సామ్.. తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ‘ఈ హాలిడేకు రెండు జతల బట్టలు మాత్రమే సర్దుతున్నా. నిజానికి నా దగ్గర చాలా డ్రెస్సులున్నాయి. కానీ అవేమీ ఇప్పుడు నాకు సరిపోవడం లేదు. అందుకే సరిపోయే రెండు జతలు మాత్రమే సర్దుతున్నా’ అంటూ ఆ పోస్టులో పేర్కొన్నది సమంత.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాతృత్వం గురించి సమంత మాట్లాడిన మాటలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘ ‘అమ్మ’ అని పిలిపించుకునే క్షణాలకోసం నేనెంతో పరితపిస్తున్నాను. నా బిడ్డను మోస్తున్నాననే అనుభూతి నా హృదయాన్ని ఆనందంతో నింపేస్తున్నది. ఈ ప్రయాణాన్ని ప్రతి క్షణం ఆస్వాదిస్తున్నా. నాకెందుకో ప్రతిరోజూ కొత్తగా ఉంది’ అంటూ సమంత భావోద్వేగానికి లోనయ్యారు.

# కీర్తి నిజంగా వేరే లెవల్

కీర్తిసురేశ్ తెరపైనే కాదు. రియల్ లైఫ్‌లోనూ షార్ప్‌గా ఉంటారు. తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టడంలో ఆమె శైలి ప్రత్యేకంగా ఉంటుంది. తాజాగా ఆమె నాని హీరోగా నటిస్తున్న ‘ది ప్యారడైజ్’ సినిమాలో భాగమైంది. ఆ సినిమాలోని ఓ ప్రత్యేక గీతంలో కీర్తి సురేశ్ నర్తించింది. ఈ విషయంపై ఓ యువతి.. అవకాశాలు లేక ఐటమ్ సాంగ్ చేసిందంటూ కీర్తి సురేశ్‌ని విమర్శిస్తూ తన ఇన్‌స్టాలో ఓ వీడియోని షేర్ చేసింది. పైగా ‘ది ప్యారడైజ్’ సినిమాను కన్నడ సినిమాగా ఆమె ఆ వీడియోలో పేర్కొన్నది. ఈ విమర్శపై కీర్తి సురేశ్ కూల్‌గా తనదైన శైలిలో సమాధానమిచ్చింది. ‘ది ప్యారడైజ్’ని కన్నడ సినిమా అనడంపై ‘వేరే లెవల్..’ అంటూ కీర్తి సైటైర్ విసిరింది. ‘చిన్న కరెక్షన్.. నాని నటిస్తున్న తెలుగు సిని మా.. కన్నడ సినిమా కాదు’ అంటూ కౌంటరిచ్చింది. అంతే.. సరిగ్గా చెప్పావ్ అన్నట్టుగా పలువురు నెటిజన్లు కీర్తి సురేశ్‌ని అభినందిస్తూ కామెట్లు పెడుతున్నారు.



## ‘కరుప్పు’ తర్వాత సూర్యకు మరో బిగ్ సక్సెస్!

### – ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ బుకింగ్స్‌లో దుమ్మురేపుతుందిగా..!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు ఇటీవల ‘కరుప్పు’ సినిమాతో మంచి విజయం దక్కిన విషయం తెలిసిందే. చాలా కాలంగా సూర్య ఎదురుచూస్తున్న సక్సెస్‌ను ‘కరుప్పు’ అందించడంతో ఆయన అభిమానుల్లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలో సూర్య నుంచి వస్తున్న తదుపరి చిత్రం ‘విశ్వనాథ్ అండ్ సన్స్’పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ‘కరుప్పు’ తర్వాత వెంటనే మరో సినిమా రావడం, అది కూడా పూర్తి భిన్నమైన క్లాస్, ఫ్యామిలీ డ్రామా కావడంతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి స్పందన వస్తుందనే ఆసక్తి నెలకొంది. ‘కరుప్పు’ తరహా మాస్ యాక్షన్ సినిమా కాకపోవడంతో బుకింగ్స్‌పై కొంత ప్రభావం ఉండొచ్చని పలువురు భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ ప్రీ–రిలీజ్ బుకింగ్స్‌లో అదరగొడుతోంది. గత 24 గంటల్లో ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో ఏకంగా 4 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు ట్రేడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇది సూర్య గత చిత్రం ‘కరుప్పు’ ప్రీ–సేల్స్‌కు దాదాపు సమానమైన స్థాయిలో




ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. కేవలం బుకింగ్స్ మాత్రమే కాకుండా.. సినిమా విడుదల రోజుకు సంబంధించిన టికెట్లతో కలిపి ఇప్పటివరకు 7 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు టాక్ వినిపిస్తోంది. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ పూర్తి క్లాస్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన కథాంశంతో తెరకెక్కిన సినిమా. యాక్షన్ సినిమాలతో పోలిస్తే ఇలాంటి ఫ్యామిలీ డ్రామాలకు ఓపెనింగ్స్ ఎలా ఉంటాయనే విషయంలో మొదట కొంత సందేహం నెలకొంది. అయితే సూర్యకు ఉన్న క్రేజ్, ‘కరుప్పు’తో వచ్చిన సక్సెస్ జోష్ ఈ సినిమాపై కూడా ప్రభావం చూపుతున్నట్లు బుకింగ్స్ చూస్తే అర్థమవుతోంది. మాస్ సినిమాతోనే కాకుండా క్లాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోనూ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగలమని సూర్య మరోసారి నిరూపిస్తున్నారని అభిమానులు అంటున్నారు. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ చిత్రానికి టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకీ అట్లూరి.. ఈసారి సూర్యతో కలిసి ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యత ఉన్న కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. సినిమా ప్రమోషన్స్‌కు కూడా మంచి స్పందన రావడంతో బుకింగ్స్ మరింత ఊపందుకున్నాయి. సూర్య గత చిత్రం ‘కరుప్పు’ విజయంతో ఆయన మార్కెట్‌లో వచ్చిన పాజిటివ్ బజ్ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’కు బాగా ఉపయోగపడినట్లు కనిపిస్తోంది. ప్రీ–సేల్స్‌లోనే 7 లక్షలకు పైగా టికెట్ల విక్రయం జరిగిందనే వార్త నిజమైతే.. సినిమా ఓపెనింగ్ డే కలెక్షన్స్‌పై భారీ అంచనాలు నెలకొనే అవకాశం ఉంది.

## ఆజా మేరీ జాని..!



టిను అనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్, విష్ణుకార్తికేయ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న న్యూఏజ్ క్రైమ్ కామెడీ ‘బా బా బ్లాక్‌షీప్’. గుణి మంచికంటి దర్శకుడు. చిత్రాలయం స్టూడియోస్ పతాకంపై వేణు దోనేపూడి నిర్మిస్తున్నారు. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని అక్టోబర్ 9న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఈ సినిమా నుంచి ‘ఆజా మేరీ జాని’ అంటూ సాగే తొలి పాటను అగ్ర సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ విడుదల చేశారు. ఈ పార్టీ సాంగ్‌ను అజయ్ లగుసాని, ఓయ్ విష్ణులపై చిత్రీకరించారు. ఓ ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్ చుట్టూ అల్లుకున్న కథ ఇదని, ఆద్యంతం అనూహ్య మలుపులతో సాగుతుందని, మేఘాలయా రాష్ట్రంలో చిత్రీకరణ జరిపామని చిత్ర నిర్మాత వేణు దోనేపూడి తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: అజయ్ అబ్రహం జార్జ్, సంగీతం: స్టీఫెన్, ఆనంద్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ్వేత దోనేపూడి, దర్శకత్వం: గుణి మంచికంటి.

## క్షయ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి

**డాక్టర్. జి. రాజేశ్వరి, డైరెక్టర్, రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం**



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగిస్తు, దేశాభివృద్ధి వైపు అడుగులు వేయాలని రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం డైరెక్టర్. డాక్టర్ జి. రాజేశ్వరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతు, గత 79 సంవత్సరాలలో భారతదేశం అన్ని రంగాలలో గణనీయమైన పురోగతి సాధించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. పౌరులందరు భాద్యతగా ఏకమై ఒక శక్తిగా ఎదిగి, శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాడే సంపూర్ణమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలోని ఉద్యోగులు కలిసికట్టుగా కృషి చేసి క్షయ రహిత సమాజాన్ని నిర్మించేలా ముందడుగు వేయాలన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టరు. ప్రసిద్ధ, డాక్టర్. నవీన్ కుమార్, డాక్టర్. దీప్తిశ్రీ, రవికుమార్ సంతోజు, ప్రకాష్ రెడ్డి, పద్మ, ఉమ, స్రవంతి, ఎస్తేర్ రాణి, జుబేధా బేగం, బాలకుమార్, రేహన్, సాంకేత్, రాధిక, అలీం, రవి, జ్యోతి, స్వప్న, కల్పన, ఖాదర్, శ్రీధర్, పురుషోత్తం, ముజీబ్, ప్రేమ్, రాణీబాయ్ తదితరులు పాల్గోన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వెంకటరెడ్డి నగర్, వాసవినగర్ రామంతపూర్ జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు మల్లేష్, ఈశ్వర్, గిరి, చందు, టిల్లు, కృష్ణ, మహేష్, చొటు, వెంకట్, ప్రవీణ్, రమేష్, అర్జున్, మల్లికార్జున్, అభిలాష్, వెంకట్, శివ, శ్రీశైలం, శ్రీనివాస్, కొమురయ్య, యాదగిరి, ముత్యాలు. ఏఐవిఎఫ్ మహిళా విభాగం తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ ఢ స్టేట్ రామంతాపూర్ ప్రెసిడెంట్ శ్రీమతి నమోజు నాగలక్ష్మి, పాక రేణుక, సరిత, లత, మంజుల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)80వా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి లోని ఆర్డీవో కార్యాలయంలో మరియు నియోజకవర్గంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం లబ్ధిదారులకు ఇంటి పట్టాలని అందజేశారు,అనంతర ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బేరివారి మండపం వద్ద బిజెపి పార్టీ నాయకులు..**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని,నేడు శ్రీకాళహస్తి పట్టణంలోని,బేరివారి మండపం వద్ద బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన ఎందరో యోధుల పోరాటాలను స్మరించుకుంటూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది.దేశ స్వాతంత్ర్య వేడుకల అపురూప ఘట్టమైన 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా. బేరివారి మండపం వేదికగా దేశభక్తి భావాలను చాటుతూ, జాతి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ దేశ ప్రజలందరికీ బీజేపీ నాయకులు, కోలా ఆనంద్ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఒక స్వేచ్ఛ కోసం కొన్ని తరాలు పోరాడాయి. మరిన్ని తరాలు ఆ స్వేచ్ఛను ముందుకు నడిపాయి.ఇక మన వంతుగా భవిష్యత్తుకి అభివృద్ధితో కూడిన స్వేచ్ఛను ఇద్దామని కోరుకుంటూ దేశప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



శంషాబాద్( ప్రశ్న న్యూస్)80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శంషాబాద్ మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్ ఆధ్వర్యంలో అట్టహసంగా జరిగాయి. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల ప్రాణ త్యాగల ప్రతిఫలం ఈ స్వతంత్రం భారతం ఇలాంటి భారతవనిని మనం అభివృద్ధి దిశగా నిలుపు కోవాలని యువత పెడదారి పడకుండా సక్రమంగా నడుచుకోవాలని అన్నారు. దేశానికి స్వాతంత్రం లభించడానికి కారణమైన మహనీయుల త్యాగాలను సదా స్మరిస్తూ ఉండాలని మోహన్ రావు సూచించారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ మాజీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షులు నందిగామ రాజశేఖర్ గౌడ్ కొత్వల్ గూడ డివిజన్ అధ్యక్షులు కొనమోల్ల శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, కో ఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, జయ సింహ , చిన్నగండు రాజేందర్, జిల్లా నాయకులు భైరమోని మల్లేష్ ముదిరాజ్ ,మంచర్ల శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి, హన్మంతు, మడపతి పరమేశ్వరి, జీవీబీ సాగర్, చంద్ర కాంత్ యాదవ్, శ్రీశైలం, మహేష్ యాదవ్, నగేష్ నాయక్, పరందములు, గుంటి చరణ్, శ్రీశైలం, సాయి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు

## కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. లెంకల భాస్కర్ రెడ్డి.




కాప్రా (ప్రశ్న న్యూస్) మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే పిల్లలతో పాటు తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లంకల భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. కుషాయిగూడ డివిజన్ పరిధిలోని ద్వారకపురి కాలనీలో అక్షర హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం అ నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లెంకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే గురుతర బాధ్యతని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్ఫోన్లు, వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.పిల్లలపై ప్రేమతో, గారాబంతో వాహనాలు ఇస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా, ఇష్టానుసారంగా నడపడం వల్ల పిల్లల ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందన్నారు. ప్రమాదాల్లో గాయపడితే జీవితాంతం వైకల్యంతో బాధపడే పరిస్థితి రావచ్చని తెలిపారు. పిల్లలకు వయసు వచ్చే వరకు, డ్రైవింగ్ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన వచ్చే వరకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను కోరారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాల నేపథ్యంలో మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లెంకల భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ బౌరంపేట మల్లారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు మొదటి గురువులైతే, ఉపాధ్యాయులు రెండో గురువులుగా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు స్మార్ట్ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. సెల్ఫోన్లకు బానిసలై విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థి దశలోని పదేళ్ల కాలాన్ని తమ భవిష్యత్తు కోసం వినియోగించుకుని చదువుపై దృష్టి సారించాలని బౌరంపేట మల్లారెడ్డి సూచించారు.

తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎంతోకష్టపడుతున్నారని, అదే సమయంలో సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.అక్షర హైస్కూల్ ప్రిన్సిపల్ బౌరంపేట అర్చన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందన్నారు. సమాజంలో వస్తున్న సాంకేతిక మార్పులు, వింత పోకడలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముందుగా తమలో మార్పు తెచ్చుకుని స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నిమ్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాల్యాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులను సాధించాలని ఆకాంక్షించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం గురించి విద్యార్థులకు వివరించారు. ఎస్ఐ సతీష్ సెల్ఫోన్ వినియోగం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏర్పేడులో క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ ప్రారంభం

**చెక్క కళాకారులకు అండగా మన కూటమి ప్రభుత్వం**



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని మాధవమాల పంచాయతీలో క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. కళాకారులకు అండగా నిలవాలనే సంకల్పంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మన ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప ముఖ్యమంత్రి అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతివృత్తుల కళాకారుల కోసం రాజమండ్రిలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా నేను వీక్షించాను.మాధవమాల గ్రామంలో ఎంతో నైపుణ్యంతో తయారు చేసే సాంప్రదాయ చెక్క బొమ్మలకు కళాకృతులకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. తరతరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న ఇక్కడి కళాకారులు ముడిసరుకు కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నారు దళారుల ప్రమేయం లేకుండా, ప్రభుత్వం నాణ్యమైన కలపను నేరుగా అసలు ధరకే అందించేందుకు ఈ వుడ్ బ్యాంక్ ఎంతో ఉపయోగపడుతుంది.ఈ సందర్భంగా స్థానిక కళాకారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నాను. మాధవమాల చెక్క కళకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక గుర్తింపు లభించేలా నా వంతు కృషి చేస్తాను. ముడి సరుకు,మార్కెటింగ్, ఆర్థిక సహకారం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని వారికి హామీ ఇచ్చాను. అంతేకాకుండా, ఈ గొప్ప కళ అంతరించిపోకుండా ఉండేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా స్థానిక యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తాం. కొత్త తరానికి ఈ నైపుణ్యాలు నేర్పించడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.సంప్రదాయ చేతివృత్తులను కాపాడుతూ,మన మాధవమాల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన జనసేన నేతలు**



ఏటూరునాగారం(ప్రశ్నన్యూస్) జనసేన ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి రెబ్బల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు.

**జనసేన కార్యకర్తల ఉత్సాహం.**

ఉదయం నుంచే ఏటూరునాగారం కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరుకున్నారు. వందేమాతరం నినాదాలతో ప్రాంగణం మారుమోగింది.దేశానికి 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో జనసేన పార్టీ ప్రత్యేకంగా సంబరాలు జరుపుకుంది. కేవలం జెండా ఎగరవేతకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలతో పండుగను అర్థవంతం చేశారు. ములుగు జిల్లా జనసేన కార్యదర్శి రెబ్బల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ప్రదీప్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.బి నగర్ కాలనీలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన విజయ్ కుమార్**



శంషాబాద్(ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడా డివిజన్ పరిధి ఆర్మీ నగర్ లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు . ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్రాన్ని సిద్ధింప చేశారని విజయ్ కుమార్ పేర్కొన్నారు. వారి ప్రాణ త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ట్రెజరర్ గాజుల సురేష్, సరికొండ కర్ణాకర్ గౌడ్, మహేష్, అనోజ్ సింగ్, పాండురంగారెడ్డి, నరేందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, అమరేందర్ చారి, టెలీశ్వరయ్య, కృష్ణారెడ్డి, అశోక్ యాదవ్, శ్రీనివాస్, రమేష్ రాథోడ్, శంకర్ ,పరంధాములు, సుధాకర్, కృష్ణమూర్తి, రవికుమార్, జగదీశ్వర్ రెడ్డి, సాయి గౌడ్, కార్తీక్, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన రంగానికి నూతన రోడ్మ్యాప్

**- ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. డి. రాజిరెడ్డి**



గజ్వేల్ ( ప్రశ్నా న్యూస్ ) తెలంగాణ ఉద్యాన పంటల అభివృద్ధికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, రాష్ట్రానికి సమగ్ర ఉద్యాన పంటల రోడ్మ్యాప్ను రూపొందించనున్నట్లు శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. డి. రాజిరెడ్డి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా. రాజిరెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం 80 ఏళ్లలో భారత్ అన్ని రంగాల్లో విశేష ప్రగతి సాధించిందని, ముఖ్యంగా ఉద్యాన రంగంలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందని పేర్కొన్నారు.

**ఉద్యాన రంగంలో అపారమైన అవకాశాలు**

తెలంగాణలో ప్రస్తుతం 12.46 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, 41.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతుండగా, 5.28 లక్షల మంది రైతులు ఉద్యాన రంగంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఏ. భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. జె. చీనా, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా. టి. సురేష్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. ఎన్. శ్రీనివాసన్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డా. డి. అనిత కుమారి, డా. డి. విజయ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ బి. నాగేశ్వరరెడ్డి, బోధనా, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూజలు - క్షుద్రపూజలు - రాజకీయాలు

## - రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్

### - తెలంగాణ రాజకీయాల్లో క్షుద్రపూజల ఆరోపణలు

### - మూఢనమ్మకాలతో మైండ్ గేమ్‌లు.? - అభివృద్ధి రాజకీయం కనుమరుగవుతోందా?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై జరగాల్సిన చర్చ కాస్తా మంత్రాలు, క్షుద్రపూజలు, ఆఘోరాల వైపు మళ్లింది. ఒకరిపై ఒకరు చేతబడులు చేయించుకుంటున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు బహిరంగంగా ఆరోపణలు చేసుకోవడం రాజకీయ స్థాయిని దిగజార్చుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**- మూఢనమ్మకాలతో మైండ్ గేమ్‌లు**

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మాట్లాడే క్రమంలో బీఆర్ఎస్ నేతలు తమిళనాడు, కర్ణాటకలకు వెళ్లి ఆఘోరా పూజలు చేయించారని, వర్షాలు పడకుండా, ప్రజలు ఇబ్బందిపడి ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలని క్షుద్ర పూజలు జరిపించారని ఆరోపించారు. అంతకుముందు కూడా తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావుపై వర్షాలు పడకుండా క్షుద్ర పూజలు చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత నమ్మకాలతో పూజలు, యజ్ఞాలు చేసుకోవడం వేరు. కానీ, ఎదుటివారిని నాశనం చేసేందుకు దుష్టశక్తులను ఆవాహన చేస్తున్నారంటూ పాలకులు, విపక్షాలు పరస్పరం ఆరోపించుకోవడం నేటి ఆధునిక డిజిటల్ యుగంలో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

**- ప్రజల్లోని అజ్ఞానాన్ని పొలిటికల్ అస్త్రంగా మార్చడం**

తెలంగాణ సమాజంలో గ్రామీణ స్థాయిలో చేతబడి , చిల్లంగి , క్షుద్రపూజలు అనే మూఢనమ్మకాలు ఇప్పటికీ కొన్ని వర్గాల్లో బలంగా ఉన్నాయి. రాజకీయ నేతలు తెలిసో తెలియకో ఇటువంటి మాటలు మాట్లాడటం వల్ల ప్రజల్లో ఉన్న ఈ అపోహలకు మరింత బలం చేకూరుతుంది. ప్రభుత్వ వైఫల్యాల వల్ల వర్షాలు పడలేదా.? లేక క్షుద్రపూజల వల్లేనా అనే పిచ్చి చర్చలోకి సామాన్యులను నెట్టడం ద్వారా, నిజమైన సమస్యలైన నిరుద్యోగం, రుణమాఫీ, మౌలిక వసతుల వివాదాల నుండి ప్రజల దృష్టిని మళ్లించవచ్చనేది రాజకీయనాయకుల అంతర్గత వ్యూహంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుంది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు నిరాధారమైన చేతబడి ఆరోపణలు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో మూఢనమ్మకాల నెపంతో జరిగే దాడులు, దాడుల్లో అమాయకులు బలయ్యే ఘటనలు పెరిగే ముప్పు ఉంది. ఒక వైపు శాస్త్రసాంకేతిక రంగాల్లో డిజిటల్ విప్లవంతో దూసుకుపోతున్న తెలంగాణకు, మరోవైపు రాజకీయ నాయకుల ఇటువంటి ప్రచారాలు ప్రతిబంధకంగా మారుతాయి.

**- అభివృద్ధి రాజకీయం కనుమరుగవుతోందా.?**

తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా అభివృద్ధి ఫలాలు, పాలనా విధానాల ఆధారంగా ఓట్లు అడిగే సంస్కృతి కాకుండా, దుష్టశక్తులు-అదృష్టం అనే భావజాలంతో ఓటర్లను ప్రభావితం చేయాలనుకోవడం రాజకీయ పార్టీల నైతిక దిగజారుడుతనానికి నిదర్శనం. ఎన్నికల్లో నెగ్గేందుకు భావోద్వేగాలను, భయాలను ఆసరాగా చేసుకుంటున్న పార్టీలు ప్రజల నిజమైన అవసరాలను పక్కన పెడుతున్నాయనడానికి ఈ సంఘటనలే ప్రత్యక్ష సాక్ష్యం. తెలంగాణ ఓటర్లు ఇలాంటి చౌకబారు ప్రచారాలను, మూఢనమ్మకాల రాజకీయాలను ఖండించాల్సిన సమయం ఆసన్నమైంది. పాలకులు చేస్తున్న అభివృద్ధి, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రజాసమస్యలపైనే చర్చ జరగాలి తప్ప, ఈ చేతబడులు - ఆఘోరాల ఆరోపణలతో ప్రజాస్వామ్య వ్యవస్థను పల్చన చేయకూడదు. నేతలు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి సమాజాన్ని వెనక్కి నెట్టే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని మేధావులు హెచ్చరిస్తున్నారు.

# డ్రైనేజీ కాలువ దాటేందుకు

# విద్యార్థుల నానా అవస్థలు

### మేడ్చల్ ఎన్‌హెచ్-44పై సైబర్ ఏజ్ స్కూల్‌కు వెళ్లే మార్గంలో తీవ్ర ఇబ్బందులు

**పలు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులలో స్పందన ఏది.? ఉద్యోగం చేస్తున్నారా.? నిద్రపోతున్నారా.? అంటున్న ప్రజలు, మేడ్చల్ సర్కిల్ కమిషనర్ సమస్యలు పట్టించుకోకపోవడం ఎందుకో.?**

**అధికారుల తక్షణ చర్యలకు స్థానికుల డిమాండ్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలోని ఎన్‌హెచ్-44 హైవే సమీపంలో సైబర్ ఏజ్ స్కూల్‌కు వెళ్లే మార్గంలో డ్రైనేజీ కాలువతో విద్యార్థులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు ప్రతిరోజూ కాలువను దాటేందుకు నానా అవస్థలు పడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ మురికి కాలువ**



పాఠశాల సమయాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. డ్రైనేజీ కాలువకు సరైన రక్షణ, సురక్షితమైన దాటివెళ్లే మార్గం లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను పాఠశాలకు పంపేటప్పుడు ఆందోళన చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు చూసి చూడనట్లు ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రజా సమస్యలు తీర్చే నాయకులమంటూ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులమంటూ చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు తీర్చిన దాఖలాలు లేవని స్థానికులు మండిపడుతున్నారు.

**కార్లు, బైక్‌లకు కూడా తప్పని తిప్పలు**

విద్యార్థులతో పాటు కార్లు, బైక్‌లపై ప్రయాణించే వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. డ్రైనేజీ పైపులు పగిలి ఉంటే వాటిని తొలగించి కొత్త పైపులు ఏర్పాటు చేసి, కాలువకు పక్కా మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే పరిస్థితి రోజురోజుకు నరకంగా మారిందని దీనిపై కమిషనర్ మౌనం వహించడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పత్రికల్లో కథనాలు వచ్చినా ఫలితం శూన్యం.?**

ఈ సమస్యపై ఇప్పటికే పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను అధికారులు పత్రికా కథనాల ద్వారా గుర్తించి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు స్పందించడం లేదంటే ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు కమిషనర్ కు జూనియర్ కమిషనర్ కు మేడ్చల్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం కావాలి.

**మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందించేనా.?**

ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్థాయిలో సమస్యను పరిశీలించి అధికారులు కూడా పరిశీలించాలి . డ్రైనేజీ కాలువకు అవసరమైన పైపులు ఏర్పాటు చేసి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారిని సురక్షితంగా తీర్చిదిద్దాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బంది పడే సమస్యను కమిషనర్ పట్టించుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కమిషనర్ నిర్లక్ష్యం చేస్తే మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా అధికారులు వెంటనే పరిష్కరించాలి. పాఠశాల మార్గం కావడంతో ప్రత్యేక దృష్టి పెట్టాలి అని స్థానికులు కోరుతున్నారు.

# విద్యా సేవలకు ఉత్తమ సేవా పురస్కారం

### జూనియర్ అసిస్టెంట్ పులి వెంకటేశ్వర్లును సత్కరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగాం (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు విశిష్ట సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. శనివారం జనగాం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.

**రెండు దశాబ్దాల సేవకు దక్కిన గౌరవం**

పులి వెంకటేశ్వర్లు విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై ఆసక్తితో ముందుకు సాగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. 20 సంవత్సరాల పాటు ఉస్మానియా యూనివర్సిటీతో విద్యార్థిగా, సీనియర్ జర్నలిస్టుగా అనుబంధం కలిగి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష సేవలు అందించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న నేపథ్యంలో ఈ పురస్కారం లభించడం విశేషంగా నిలిచింది.

**సహకరించిన వారికి కృతజ్ఞతలు**

తనకు ఉత్తమ సేవా అవార్డు రావడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ విద్యాధికారి జితేందర్ రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పులి వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజలు, విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**అభినందనల వెల్లువ**

విద్యార్థి, జర్నలిస్టు, రెవెన్యూ ఉద్యోగి, ప్రస్తుతం విద్యాశాఖలో ఉద్యోగిగా వివిధ రంగాల్లో సేవలందించిన పులి వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా పురస్కారం లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన సేవలకు ప్రభుత్వ గుర్తింపు లభించడం అభినందనీయమని పలువురు పేర్కొంటూ ఆయనను అభినందించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ: మంత్రి ఉత్తమ్

- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన
- ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ
- స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం**(ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం కలెక్టరేట్లో లబ్ధిదారులకు అత్యున్నత సాంకేతికతతో కూడిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పంపిణీ చేసారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల కోసమే పనిచేస్తున్న మన ప్రజా ప్రభుత్వం, తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచాం. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588